కానరాని బీఈడీ కళాశాలలో

## పోటాపోటీగా చూచి రాతలు

కాగితాలకి పరిమితమైన కానరాని ఆ కళాశాలలు...?

-6లో



పెన్ పవర్ ప్రకాశం

# పేదరికం లేని సమాజమే ప్రభుత్వ ధ్యేయం

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**కందుకూరు మున్సిపాలిటీకి 50 కోట్ల ప్రకటించిన చంద్రబాబు**

**కందుకూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 15**

పేదరికం లేని సమాజమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర ,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట గ్రామ పర్యటన కు రావడంతో గ్రామమంతా చంద్రోత్సాహంతొ తొణికిసలాడింది. ఎటువంటి ఆర్భాటాలకు తావు లేకుండా సామాన్య వ్యక్తిలా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ గ్రామం నలుచెరుగులా పర్యటించడంతో గ్రామస్తులు ఆనందపరవశులయ్యారు. తొలుత దూబగుంట గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ముఖ్యమంత్రి గ్రామంలో భీమని హరికృష్ణ ఇంటిలో ఇంకుడుగుంతను పరిశీలించి ఆయా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మరో గ్రామస్తురాలు గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారా అని విచారిస్తూ ముందుకు సాగారు. అదే దారిలో ఎన్ సి సి విద్యార్థులు చక్కగా వరుస క్రమంలో నిలబడి ముఖ్యమంత్రి ని సాదరంగా గౌరవించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేశ్వర్లు అనే ముదుసలి ఇంటి వద్ద ఆగి వారిని పరామర్శించిన ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందుతుందాయని ఆరా తీశారు. వారు సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన అరటిపండ్ల గెలను ముఖ్యమంత్రికి ఆప్యాయంగా అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దూబగుంట కుంట వద్ద ప్లాంటేషన్ ను పరిశీలించి గ్రామ మహిళలు ఆత్తింటి గోవర్ధిని, సుమలత, రమాదేవి, వీణ, భారతి లతో ముఖ్యమంత్రి మాట్లాడారు. సుమలత మాట్లాడుతూ పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛాంధ్ర 5 సూత్రాలైన వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత, ఇల్లు, పరిసరాల పరిశుభ్రత,

నీరు, గాలి పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత తదితర అంశాలను తాను ఆచరించడమే కాకుండా గ్రామస్తులకు సైతం అవగాహన కల్పిస్తున్నానన్నారు. దాంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ అందరూ ఇటువంటి చైతన్యం కలిగి ఉండాలన్నారు. గ్రామస్తులతొ ఆప్యాయంగా గడిపిన ముఖ్యమంత్రి అనంతరం బస్ లోనే భోజనం చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన ప్రజలతొ ముఖాముఖి కు తరలివెళ్లారు. కందుకూరు మున్సిపాలిటీకి 50 కోట్ల విడుదల చేయాలని మంత్రి నారాయణకుఫస్ట్ సూచించారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, సి డి యం ఎ సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, మాజీ శాసన సభ్యులు దివి శివరాం, ఇంటూరి రాజేష్, చల్లా శ్రీనివాసరావు, దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మీ నరసింహం, సోమినేని రవీంద్ర, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను,పాల్గొన్నారు.
































# స్వచ్ఛాంధ్ర వ్యక్తికో, సంస్థకో చెందిన కార్యక్రమం కాదు

## జనవిజ్ఞాన వేదిక క్యాలండర్ ఆవిష్కరణ



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

జనవిజ్ఞాన వేదిక 2025 క్యాలండర్ ను స్థానిక భారతి నర్సింగ్ హోమ్ నందు డాక్టర్ కొల్లా నాగేశ్వర రావు ఆవిష్కరించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కొల్లా నాగేశ్వర రావు మాట్లాడుతూ సైన్స్ ప్రచార ఉద్యమంలో జనవిజ్ఞాన వేదిక పాత్ర ప్రముఖమైనదని అన్నారు. మెరుగైన సమాజం ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్న జనవిజ్ఞాన వేదిక ఆశయాలు తెలుసుకొని సభ్యత్వం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొల్లా మధు, కొండమ్మ,సమతా కమిటీ బాద్యులు సమత, చిగురుపాటి చిన్నాజి, మీనా, ధనుంజయ్ పాల్గొన్నారు.

## వెలు గొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల బడ్జెట్లో కేటాయించాలి

**సిపిఎం పార్టీ ఎమ్మెల్యే కు వినతిపత్రం**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

వెలు గొండ ప్రాజెక్టుకు 2000 కోట్ల రేపు పెట్ట బోయే బడ్జెట్లో నిధులు కేటాయించాలని శనివారం సిపిఎం పార్టీ నాయకులు గిద్దలూరు శాసనసభ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. వెనుకబడ్డ పశ్చిమ ప్రకాశం అభివృద్ధి జరగాలంటే జీవనాధారమైన వెలుగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి అయ్యి ఆ ప్రాజెక్టు నీళ్లు సాగుకు, తాగుకు రావడంతో పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రాజెక్టు పూర్తి అయ్యేందుకు 2025- 26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో 2000 కోట్లు నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న శాసనసభ సభ్యులందరూ కూడా రేపు జరగబోయే శాసనసభ బడ్జెట్ సమావేశంలో వెలిగొండ ప్రాజెక్టుకు అధిక నిధులు అడిగేందుకు జిల్లా మంత్రులు శాసనసభ సభ్యులు అందరం కూడా కృషి చేస్తామని అన్నారు. ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు టి ఆవులయ్య బి నరసింహులు జే అల్లూరి స్వామి శ్రీను డివిజన్ మూర్తి కే అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అదేశముల మేరకు 3 వా శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కి స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్





**దొనకొండ ఫిబ్రవరి 15 పెన్ పవర్**

మండల కేంద్రంలో స్వేచ్ఛ ఆంధ్ర-స్వేచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా దొనకొండ మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల పరిధి నందు వున్నా వీధి వెంట ఉన్న చెత్త కుప్పలుతొలగించడం జరిగినది.మరియు బ్లీచింగ్ సున్నం చెల్లించడం, గ్రామ ప్రజలచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపించడం జరిగినది. అనంతరం దొనకొండ లోని మండల కార్యాలయము నందు ఎంపీడీఓ ,ఈఓపిఆర్ ఆర్డి గారు అయిన ఆధా0 షఫీ గారుమరియు అని గ్రామ పంచాయతీ లలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ , అడ్మినిస్ట్రేషన్ అధికారి, దావూదు,స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ రమేష్ మరియు ఆఫీసు సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పి.కృష్ణమూర్తి ఎం.శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### స్వచ్ఛాంధ్ర మిషన్ లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి
### పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, నివాస ప్రాంతాల్లో పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి
### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ్యాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మెప్మా సిబ్బంది, సచివాలయ, సిబ్బంది, నాయకులు, మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ్యాంధ్ర మిషన్ ప్రతిజ్ఞ చేశారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చీపురు పట్టుకొని రోడ్డు పైన ఊడ్చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని, వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. గిద్దలూరు పట్టణంలో పరిశుభ్రత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల ఒక టీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుమన్నారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా ప్రభుత్వం నిర్దేశించే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలన్నారు. ఇళ్లతో పాటు... బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని.. పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోవాలని గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత,



ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. రోడ్ల పై చెత్త వేసి అంతా క్లీన్ గా ఉండాలని, స్లోగన్స్ ఇస్తే కుదరదన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చునన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలన్నారు. నేటి నుంచే గిద్దలూరు పట్టణంలోని ప్రతి వార్డులో, ప్రతి వీధిలో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, కమీషనర్ వెంకట దాస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్తాల సుబ్బారెడ్డి, స్థానిక కౌన్సిలర్ లోక్కు రమేష్, కమీషనర్ వెంకటదాసు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.






## సోమవారపేటలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

### పరిసరాలు ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలి -ఎన్ఆర్ఈజీఎస్ ఏపిడి భాస్కర్ రావు



**బెస్తవారిపేట, పెన్ పవర్ ఫిబ్రవరి 15:**

ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా నేస్తవారిపేట మండలంలోని సోమవారపేట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడి భాస్కర్ రావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు అంటూ వ్యాధుల బారిన పడే అవకాశం లేదన్నారు.పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను సిబ్బందితో ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. గ్రామాలలో మురుగునీరు నిలువ లేకుండా ఉండేందుకు, మీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ గుడి గొంతులో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బేస్తవారిపేట మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో 1027 ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రభుత్వం ఆదేశాలు మంజూరు చేసిందని తెలిపారు. బెస్తవారిపేట మండల అభివృద్ధి అధికారి రంగనాయకులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంకుడు గుంతల కార్యక్రమానికి గ్రామపంచాయతీలోని ప్రజలు సహకరించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, వీఆర్వో చెన్నమ్మ,బెస్తవారిపేట ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ గురు వర కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, ఈసీ రమేష్ , తెలుగుదేశం నాయకులు ప్రేమనంద్ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ముప్పూరి రాము, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబీయం కాంపౌండ్ స్థలాల క్రయ విక్రయాలను నిలుపుదల చేయాలి

**బెస్తవారిపేట,పెన్ పవర్ ఫిబ్రవరి 15:**

బేస్తవారిపేట మండలం బేస్తవారిపేట గ్రామంలోని స్థానిక ఏబీయం చర్చి కాంపౌండ్ పరిధిలోని సీఎన్ఎం హైస్కూల్ తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ చర్చికి సంబందించిన క్రైస్తవ ఆస్తుల క్రయవిక్రయాలు జరపటం నేరమని గతంలో చేసిన రిజిస్ట్రేషన్లు చెల్లవని మద్రాస్ హైకోర్టు సిఎస్ నెంబర్ 124/1994 లో తీర్పును అప్పట్లో విలువరించింది. ఆ కోర్టు తీర్పును దిక్కరించి కొందరు వ్యక్తులు బెస్తవారిపేట రెవెన్యూ పరిధిలోని 41,42,43,44,45,46,47,48,49,50 సర్వే నెంబర్లు మరియు పూసలపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 96/1 లలో క్రయవిక్రయాలు జరగకుండా మరియు ఆ స్థలాల్లో ఎటువంటి కట్టడాలు జరపకుండ చర్యలు తీసుకోవాలని బేస్తవారిపేట తాసిల్దార్ జితేంద్ర కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగాఅడ్వకేట్ చిలకా చంద్ర శేఖర్,గంగవరపు భాస్కర్ రావు



,దయానంద్, భాస్కర్,మరియు కంభం ఫీల్డ్ పరిరక్షణ కమిటీ సభ్యులు తోటకూర విక్టర్ ,చల్లగాలి జోసెఫ్,కువ్వరపు సమ్యూల్ ,చిట్టెం సైమన్ పీటర్ చల్లగాలి విక్టర్,మట్టేమల్ల రాజేంద్ర ,చల్లగాలి విక్టర్ ,మట్టేమళ్ళ దానం , మొదలైన వారు పాల్గొన్నారు.

## మొగుళ్లూరు కేజీబీవీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన యునాని డాక్టర్ విమల ప్రియదర్శిని**





**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 15:**

మండలంలోని మొగుళ్లూరు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం(కేజీబీవీ)లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ యునాని వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.విమల ప్రియదర్శిని పాల్గొని విద్యార్థుల చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులతో కలిసి డాక్టర్;పాఠశాల పరిసరాలలో ఉన్న చెత్తను చీపురు పట్టి శుభ్రం చేశారు. విద్యార్థులకు డస్ట్ బిన్స్ వాడకం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యత మరియు చర్మ వ్యాధులకు సంబంధించి డాక్టర్ అవగాహన కల్పించారు.;అనంతరం వారికి మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విమల ప్రియదర్శిని మాట్లాడుతూ స్వచ్ఛత మన ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే సందేశాన్ని ఇచ్చారు. ప్రతి నెల మూడవ శనివారము స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహించి తద్వార ఆఫీసులు, పాఠశాలలు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుట వలన అంటువ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చునని అన్నారు. ఈ ప్రతిషాత్మక కార్యక్రమము రాష్ట అభివృధికి ఎంతగానో దోపంద పడుతుందని యునాని మెడికల్ ఆఫీసర్ ప్రియదర్శిని ఈ సంధర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు-2 ఏ.ఎన్.ఎం కవల కుమారి, ఎం.ఎల్.హెచ్.పీ శ్రీపావని, ఆశాకార్యకర్త జ్యోతి మరియు కేజీబీవీ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధుల నివారణకు, పరిశుభ్రతకు ఇంకుడు గుంటలు దోహదం

**కొమరోలు మండలానికి మంజూరైన ఇంకుడు గుంతల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన ఎంపీడీవో, ఏపీవో తదితరులు.**

**గోపానిపల్లి లో ఇంకుడు గుంత ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు.**

**ఒకే రోజు 343 ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం- ఎంపీడీవో మస్తాన్ వలి.**





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

అంటువ్యాధుల నివారణ, గ్రామాలలో పరిశుభ్రత ,ప్రజల ఆరోగ్య పరిరక్షణ ,భూగర్భ జలాల పెంపుదలకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలానికి 343 ఇంకుడు గుంతలు మంజూరయ్యాయి. వాటిని మండలంలోని 14 పంచాయతీల లోని గ్రామాలలో ఏర్పాటు చేయుటకు అధికారులు చర్యలు తీసుకున్నారు .అందులో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాలలో ఇంకుడు గుంతలకు భూమి పూజ కార్యక్రమాలు చేపట్టారు. కొమరోలు పంచాయతీలోని గోపాని పల్లె చెందిన వగ్ర భాస్కర్ ఇంటిముందు ఏర్పాటు చేయపెట్టిన ఇంకుడు గుంతకు భూమి పూజ నిర్వహించారు .ఆ కార్యక్రమానికి ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఏపీవో మహాలక్ష్మి దేవి ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీడీవో ఏపీవో ఇంకుడు గుంతకు భూమి పూజ చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్క ఇంకుడు గుంతకు 6000 రూపాయలు మంజూరు చేస్తున్నామని గుంట తవ్వకానికి రెండు రోజుల కూలీలకు 550 రూపాయలు చెల్లించ వలసి ఉండగా, మిగిలిన 4500 వేల రూపాయలను ఇంకుడు గుంతకు అవసరమైన మెటీరియల్ కొరకు వినియోగిస్తారని చెప్పారు. ఇళ్ళ ముందు ఇంకుడు గుంటల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని అంటూ ,ఇంటిలో నుంచి వస్తున్న మురుగునీరు రోడ్డుపైకి ప్రవహించి అసహ్యాన్ని కలిగించడమే కాకుండా అంటువ్యాధులు కూడా సంక్రమించే ప్రమాదం ఉన్నదని తెలిపారు. అంతేకాక వీధుల పరిశు భ్రతకు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, భూగర్భ జలాల పెరుగుదలకు ఇంకుడు గుంటలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకోవాలని ,అందుకు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు కాగలవని అన్నారు. ఏపీవో మహాలక్ష్మి దేవి మాట్లాడుతూ, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని మురుగునీరు ఇంకుడు గుంటలోనికి వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, అంతేకాక భవనాలపై నుండి వస్తున్నా వర్షపు నీరు, ఇళ్లలో నుంచి వస్తున్న వృధా నీరు ఇంకుడు గుంటలోనికి ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనితో పరిశుభ్రత ,ఆరోగ్యం ,భూగర్భ జలాల పెంపుదల జరుగుతుందని అన్నారు . అనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది ,లబ్ధిదారులు, ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఆ కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్వలి ,ఏపీ ఓ మహాలక్ష్మి దేవి ,ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి బ్రహ్మయ్య ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సాగునీటి సంఘం అధ్యక్షులు వీరం రెడ్డి శ్రీరామి రెడ్డి ,మండల కోఆర్డినేటర్ భాష ,లబ్ధిదారులు వగ్ర భాస్కర్ , సాంకేతిక సహాయకులు కటారు శ్రీనివాసులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఎస్ కోటిరెడ్డి, క్షేత్ర సహాయకులు బద్వేలి నారాయణరెడ్డి ,బోయిళ్ళ నారాయణరెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొదిలిలో వైభవంగా కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు





**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 14**

పొదిలి పట్టణంలోని ఓబుల శెట్టి వారి వీధిలో గల కోదండ రామస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి ఈనెల 10వ తేదీ నుండి ప్రారంభమైన ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం నాటికి ముగిశాయి చివరి రోజు శనివారం నాడు స్థానిక ప్రముఖ డాక్యుమెంట్ రైటర్ మలిశెట్టి వరదారాయుడు, కుటుంబ సమేతంగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు అదేవిధంగా జనసేన, కాపు సంఘం నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, ధర్మపత్ని, మాజీ ఎంపీపీ వెలిశెట్టి విజయ గౌరీ లు ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు వెంకటేశ్వర్లు దంపతులు రాక సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎస్ నాగేశ్వరరావు, సతీమణి మల్లేశ్వరి వారికి సాదరంగా స్వాగతం పలి కి, పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు అనంతరం దేవస్థానం నిర్వాహకులు భక్తులకు భారీగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు**



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 14**

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పొదిలి మునిసిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు కోరారు శనివారం నాడు పొదిలిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పట్టణంలో మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పట్ల అందరికీ అవగాహన కల్పించారు అలాగే తడి చెత్త, పొడి చెత్త లపై కూడా ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆయన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, సచివాలయ, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఎంతో మేలు

**దేశం నాయకులు డాక్టర్ ఇమాంసా**



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 14**

పరిసరాల పరి శుభ్రత తో ఎంతో మేలు జరుగుతుందని తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస చెప్పారు శనివారం నాడు పట్టణంలోని నాలుగవ సచివాలయం వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఇమాంస మాట్లాడుతూ పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు అవకాశముంటుందన్నారు వ్యాధులు ప్రభలేందుకు అపరిశుభ్ర మైన పరిసరాలు కూడా ఒక కారణమని ఆయన చెప్పారు అందువల్ల ప్రతి ఒక్కరూ తమతో పాటు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా వ్యాధుల బారి న పడకుండా ఉండాలని ఇమాంస సూచించారు ఆరోగ్యకరమైన వాతావరణం వల్లనే సమాజాభివృద్ధి కూడా గణనీయంగా జరుగుతుందన్నారు అనంతరం ఆయన మండల దేశం నాయకులతో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు.

# గేదెల కొరకు నీటి కుంటలో దిగి మహిళ మృతి

**ఎర్రగుంట్ల గ్రామంలో విషాదం -మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరుకు తరలింపు.**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు ఇన్చార్జి ఎస్ హెచ్ ఓ పవన్ కుమార్.**



**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

నీటి కుంటలోకి వెళ్లిన గేదెలను మళ్లించుకుని వచ్చేందుకు కుంటలోకి దిగిన ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన నారు వెంకటయ్య భార్య నారు వెంకటమ్మ( 69 )అనే మహిళ నీటిలో మునిగి ఊపిరి ఆడక చెందిన సంఘటన కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని ఎర్రగుంట్ల గ్రామంలో జరిగింది. కొమరోలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన నారు వెంకటమ్మ అని మహిళ తన గేదెలను మేపుకొని వచ్చేందుకు రోజూ వలే శుక్రవారం ఉదయం పొలానికి వెళ్ళింది. ఆ గ్రామానికి అర కిలోమీటర్ దూరంలో గల లోతైన నీటి కుంటలో నీరు తాగేందుకు దిగిన గేదెలు ఎంతసేపటికి బయటకు రాలేదు. దీనితో మహిళ తన గేదెలను నీటి కుంటలో నుంచి మళ్లించుకుని వచ్చేందుకు కుంట లోతు తెలియక కుంటలోకి దిగింది. అయితే దాదాపు 12 అడుగుల లోతు ఉన్న కుంటలో దిగిన ఆమె నీటిలో మునిగిపోయి ఊపిరాడక మృతి చెందింది..సాయంత్రం గేదెలు ఇంటికిరాగా, వెంకటమ్మ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించేందుకు పొలానికి వెళ్లారు . ఆమె ఆచూకీ ఎక్కడ కనిపించకపోవడంతో కుంట వద్దకు వెళ్లి చూడగా బయట ఆమె చెప్పులు కనిపించాయి. అనుమానంతో కుంటలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టగా వెంకటమ్మ మృతదేహం బయటపడింది .మృతురాలికి భర్త, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భర్త వెంకటయ్య పక్షవాతంతో మంచానికి పరిమితమై ఉన్నాడు. మృతురాలి పెద్ద కుమారుడు నారు బ్రహ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ ఎర్రగుంట్ల గ్రామానికి చేరి వివరాలు సేకరించారు .ఆ మేరకు మృతదేహాన్ని శనివారం ఉదయం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .అక్కడే మృతదేహానికి అల్లినగరం విఆర్ఓ పివి రమణ తదితర గ్రామ పెద్దల సమక్షంలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు .కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ తెలిపారు. వెంకటమ్మ మృతితో ఆమె కుటుంబంలో ఎర్రగుంట్ల గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## పొదిలి మానవత సంస్థకు యాసిన్ ఆర్థిక సాయం



**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 14**

సమాజసేవే ప్రధాన ధ్యేయంగా పేదలకు ఆపన్న హస్తం అందిస్తూ, అనతి కాలంలోనే మంచి పేరు ప్రతిష్టలు తీసుకుని వచ్చిన పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు తెలుగుదేశం పార్టీ జిల్లా మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ యాసిన్ తన వంతు సాయం అందించారు శనివారం నాడు తన పుట్టినరోజు, మరియు వివాహ రోజు సందర్భంగా మానవత స్వచ్ఛంద సంస్థకు పదివేల 116 రూపాయల నగదు సాయాన్ని అందజేశారు సాయం అందించిన యాసిన్ స్వచ్ఛంద సేవా సంస్థ లో సభ్యుడిగా కొనసాగుతూ, తన వంతు సేవలు అందిస్తున్నారు కాగా మానవతా స్వచ్ఛంద సంస్థకు ఆర్థిక సాయం అందజేసిన షేక్ యాసిన్ ను మానవత స్వచ్ఛంద సంస్థ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆదర్శ గ్రామమైన పెదవేంకన్నపాలెంలో గ్రామసభ



**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మండలంలోని పెదవేంకన్నపాలెం గ్రామాన్ని ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన గా ఎంపిక చేయడం జరిగిందని ఎంపీడీఓ పి సుజాత తెలిపారు. ఆదర్శ పంచాయతీని శనివారం నాడు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సందర్శించి బేస్లైన్ సర్వే గురించి, అభివృద్ధి పనుల గుర్తించు విధానం గురించి ఎస్సి కాలనీ ఎంపీపీ పాఠశాల ప్రాంగనము లో కన్వర్జెన్స్ సమావేశం గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎంపీడీఓ పి సుజాత మాట్లాడుతూ పొన్నలూరు మండలంలో పెద్దవెంకన్నపాలెం గ్రామపంచాయతీ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాలుగా ఎంపీక జరిగిందని ,కేవలం ఎస్సి సామాజిక వర్గానికి సంబంధించిన ఈ పథకం సామాజికంగా, ఆర్థికంగా, మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీల ప్రజలు వుండాలని పెట్టారని చెప్పడం జరిగినది. శనివారం నాడు పెదవెంకన్నపాలెం లో గ్రామసభ నిర్వహించామని చెప్పడం జరిగింది. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకానికి సంబంధించి సవివరముగా చర్చించడం జరిగినది. 10 డొమైన్స్ లో పొందుపరిచిన 50 ఇండికేటర్ల గురించి వివరించడం జరిగినది . 10 డోమైన్స్ కి సంబంధించి కాంపొండెంట్స్ లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య , ఆరోగ్యం అండ్ సంపూర్ణ పోషణ , హౌసింగ్, ఎలక్ట్రిసిటీ , అంతర్గత రోడ్లు , సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్ ,డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్ మరియు స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి వివరిస్తూ ప్రస్తుత మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను సమన్వయం చేసుకుంటూ సర్వే, కన్వర్జెన్స్ పనులు గుర్తించాలని సవివరముగా వివరించడం జరిగినది. సాంఘిక సంక్షేమ శాఖ నుండీ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం లో 20 లక్షలకి సంభందించి విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ లో అంగనవాడి బాత్రూం లకి, అంతర్గత రోడ్లకి , సిసి రోడ్ల డ్రైన్లకి , సామాజిక భవనాలు, త్రాగు నీరు కి, డిజిటలైజేషన్ కి తధితర పనులకి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోని వెంటనే త్వరిత గతిన లైన్ అంచనా వేసుకొని ప్రధానమంత్రి ఆదర్శ యోజనలో పొందుపరచాలని పంచాయితీ కార్యదర్శులకు సూచించడం జరిగింది.త్వరిత గతిన అందుబాటులో ఉన్న 20 లక్షలు మేరకు పనులు గుర్తు కోవాలని చెప్పటం జరిగినది. తధుపరి గ్రామములో పర్యటించి పరిసరాలను పర్యవేక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈ ఓఆర్డీ నాగేశ్వరరావు ఏ పి ఓ మాచర్ల ఏ పి న్ శ్రీనివాస్ చల్లా శ్రీనివాసరావు తుమాటి చిన్నపనాయుడు కోయ రాంబాబు చల్లా సురేష్ పంచాయతీ కార్యదర్శులు , సచివాలం సిబ్బంది , ఎస్సీ కాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## దివ్యాంగుల సమస్యల

**-పరిష్కారంలో తాత్సారం తగదు**

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి నిర్లక్ష్యము, తాత్సారం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం శనివారం ప్రకాశం భవనంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పాల్గొని దివ్యాంగుల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 60 మంది దివ్యాంగులు వారి సమస్యలపై అర్జీలను సమర్పించినట్లు చెప్పారు. సత్వరమే ఈ అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దివ్యాంగ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు తీసుకురావడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**సీడీపీఓ టీ.అరుణ**



**గుడ్లూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 15:**
తమ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న దివ్యాంగ చిన్నారులను గుర్తించి, వారిని కేంద్రానికి తీసుకురావడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అంగన్వాడీ కార్యకర్తలకు సీడీపీఓ టీ.అరుణ తెలిపారు. ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్యపై ప్రత్యేక దృష్టి సారించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ భీ, పధాయి భీ కార్యక్రమ శిక్షణ తరగతులు చేవూరు హైస్కూలులో శనివారం మూడవ రోజు జరిగాయి. ఈ శిక్షణ కార్యక్రమాలకు మండల పరిధిలో ఉన్న అంగన్వాడీ కార్యకర్త అందరూ హాజరయ్యారు. వీరికి డిజిటల్ బోర్డుపై పోషణ్ భీ, పధాయి భీ కార్యక్రమం గురించి సీడీపీఓ వివరించారు. దివ్యాంగ చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు పెంపకం పద్ధతులపై అవగాహన కల్పించు పద్ధతులను కార్యకర్తలకు క్షుణ్ణంగా వివరించారు. ఇటువంటి చిన్నారులపై ఎక్కువ శ్రద్ధ చూపించాలని, అటువంటి చిన్నారులను అందరితో కలిసి మెలిసి ఉండవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని, నిర్లక్ష్యం వహించవద్దని సీడీపీఓ అరుణ కార్యకర్తలకు సూచించారు.

## అడవికి నిప్పు పర్యావరణానికి ముప్పు

**గోడ పత్రిక ఆవిష్కరణడిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు నిషాకుమారి**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**
అడవికి నిప్పు పర్యావరానికి ముప్పు అడవుల పై అవగాహన కల్పిస్తూ గోడ పత్రాన్ని గిద్దలూరు డిప్యూటీ డైరెక్టర్ టైగర్ ప్రాజెక్టు నిషాకుమారి సోమవారం నాడు ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎండాకాలం సమీపిస్తున్న అడవులలో ఎండు గడ్డి రాలుతుందని పొరపాటున కూడా నిప్పు పెట్టరాదన్నారు అడవికి నిప్పు పెడితే గ్రామాల వరకు వ్యాపించి మనుషులకు ప్రమాదం కలుగుతుందని అంతేకాకుండా అడవిని నమ్ముకుని జీవిస్తూ మూగజీవాలు , క్రూర మృగాలు, జంతువులు బలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆమె తెలిపారు వన్యప్రాణి నివారణ చట్టం కింద అడవి జంతువులు వేటాడడం నేరమని ఇలా వేటాడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప అటవీ శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గిద్దలూరు అటవీ రేంజ్ అధికారి సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పొదిలి కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న అనిల్ దంపతులు

**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 14**
పొదిలి పట్టణంలోని ఓబుల శెట్టి వారి వీధిలో గల కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్, సతీమణి సురేఖ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు అయిన శనివారం నాడు అనిల్ దంపతులు ఆలయానికి విచ్చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు 25వ వార్షికోత్సవ సందర్భంగా కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు బ్రహ్మోత్సవాల సందర్భంగా కోదండ రామస్వామి ఆలయానికి విచ్చేసిన వరికుంట్ల అనిల్, ధర్మపత్ని సురేఖలను ఆలయ నిర్వాహకులు ఎస్ నాగేశ్వరరావు, సతీమణి మల్లేశ్వరి లు సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు జరిపించారు.



## కానరాని బీఈడీ కళాశాలలో

# పోటాపోటీగా చూచి రాతలు

**కాగితాలకి పరిమితమైన కానరాని ఆ కళాశాలలు...?**
**కష్టపడి చూసి రాత గా పరీక్షలు రాసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి క్యూ కడుతున్న కాబోయే చాత్రోపాధ్యాయులు**
**ప్రకాశ పశ్చిమం అంటేనే పెట్టింది పేరు అన్న తీరులో గిద్దలూరు లో పరీక్షలు నిర్వహిస్తున్న ఆ కళాశాలలు..**
**ఓపెన్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లాగా మారిన బీఈడీ పరీక్షలు..**
**ఇక్కడ పరీక్షలు రాయాలి అంటే కాసులు ఉంటే చాలు కాపీలు కొట్టొచ్చు ఉపాధ్యాయులుగా మారను వచ్చు ..**





**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**
కేవలం కాసులు కురిపిస్తే చాలు పరీక్షలు కూడా వారే రాసి సర్టిఫికెట్లు చేతికి అందించేందుకు సిద్ధం అన్న తీరులో ఆ కళాశాలలో ఆ కళాశాల నిర్వాహకులు ప్రవర్తిస్తున్నా చోద్యం చూస్తున్న అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు ఎన్నోఏండ్లుగా ఈతంతు జరుగుతున్న, ఎన్ని ఫిర్యాదులు చేసినా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టక డబ్బులు దండుకుని నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారు అనిచెప్పక తప్పదు, ఇది ఏ ప్రభుత్వం ఉన్నా జరిగే తంతే.అధికారులకు ముడుపులందితే చాలు కళాశాల లేకున్నా పరిమిషన్ లు కాగితాల మీదఉంటాయి పరీక్షా కేంద్రాలు కోరిన చోటవస్తాయి. కానీ కళాశాలలుండవు క్లాసులు జరగవు విద్యార్థులు ఉండరు. కేవలం పరిక్షాలసమయం లొనే ఒరిస్సా అస్సాం బీహార్ ఉత్తర ప్రదేశ్ రాష్టాల నుండి కో కొల్లలుగా విద్యార్థులు విద్యార్థులు దిగిపోతారు. జిల్లా ఉన్నతాధికారులకు ఈ విషయం , ఆర్జేడీ కార్యాలయానికి తెలిసనా తెలియనట్లు ఉండటం పరిపాటి ఐపోయిందే కాబోలు మీడియాలో ప్రతి సంవత్సరం ఇదే అంశంపై పలు రకాల కథనాలు ప్రచురితం అయినప్పటికీ వారికి మాత్రం ఈ చోద్యం చూస్తూనే ఉన్నారు !!. లక్షల్లో ఆర్జిస్తూ విద్య బుద్ధులు నేర్పవలసినటువంటి పండితులకు జ్ఞానం లేకుండానే పట్టాలను పంపిణీ చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారు అధికారులు. ఎవరికైనా మామూలు ఇచ్చి పని చేయిస్తాం అంటూ దర్జాగా కళాశాలలు నిర్వహిస్తున్నారు యజమానులు ఇదంతా ఎక్కడో కాదండోయ్ ప్రకాశ పశ్చిమ ప్రాంతమైన గిద్దలూరు నియోజకవర్గంలోనే కళాశాలలు కానరావు కానీ పరీక్షలు రాసేందుకు కోకొల్లలుగా విద్యార్థులు వస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులను ఇక్కడికి పిలిపించి వారితో పరీక్షలు రాపించి పట్టాలు కట్టబెడుతున్నారు ,కనీసం బోర్డులు కనిపించని కళాశాల యజమానులు అలాంటి పట్టాలు పొందినవారు రేపటి ఉపాధ్యాయులు ఇది మన ఖర్మ అనే చెప్పాలి. ఇకనైనా సంబంధిత యూనివర్సిటీ అధికారులు స్పందించాలని స్థానికులు పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. కానరాని ఈ గుప్త కళాశాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఉపాధ్యాయులను తయారు చేయాలని అలాంటి కళాశాలలను ప్రోత్సహించాలని. మాస్ కాపీయింగ్ చేసే కళాశాల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు గిద్దలూరు నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్ గిద్దలూరు లోని బీఈడీ కళాశాలపై యూనివర్సిటీ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుకోనకపోతే నేరుగా యూజీసీ ఎన్సీటీఈ, చైర్మన్ కు పీర్యాదు చేస్తామని గుమ్మారాముడు పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైసీపీ నేతలు





**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 15**
కొమరోలు మండలం తాటిచెర్ల గ్రామంలో జరిగిన వివాహ వేడుకల సందర్భంగా నూతన వధూవరులను గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ అన్నా రాంబాబు, కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి, ఎంపీటీసీలు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.తాటిచెర్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మలికే పాపా నాయుడు కుమారుని వివాహ మహోత్సవం శనివారం రంగ రంగ వైభవంగా జరిగింది. పాపా నాయుడు ఆహ్వానం మేరకు ఆ కార్యక్రమానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు, కొమరోలు మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, కొమరోలు మండల సీనియర్ వైసీపీ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి, ఎంపీటీసీలు షేక్ సుభాని ,షేక్ మౌలాలి ,ఎన్ తిరుపతి రాజు తదితర వైసిపి నేతలు హాజరయ్యారు .ఆ సందర్భంగా అన్నా రాంబాబు ,సారే వెంకట నాయుడు వెంగయ్య చౌదరి తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఏర్పాటు చేసిన పలహార విందులో వైసీపీ నేతలు పాల్గొన్నారు. తమ ఆహ్వానం మేరకు తమ కుమారుని వివాహ వేడుకలకు హాజరైన మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబుకు, జడ్పిటి సభ్యులు వెంకట నాయుడుకు ,వైసీపీ సీనియర్ నేత నాదెళ్ల వెంగయ్య చౌదరి, ఎంపీటీసీలకు పాపా నాయుడు ధన్యవాదాలు తెలిపారు.


## గ్రామ అభివృద్ధికి సహకరించాలి

**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15.**
ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా ముండ్లమూరి వారి పాలెం గ్రామానికి పలు అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ మేరకు గ్రామంలో పనులు వేగవంతం చేయాలని ముండ్లమూరి వారి పాలెం గ్రామస్తులు శనివారం నాడు హైదరాబాద్ లోని ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ను కలసి విన్నవించారు. గ్రామానికి చెందిన యువ నాయకులు నల్లూరి మాధవ ఆధ్వర్యంలో యువకులు శనివారం దామచర్ల సత్యను మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దామచర్ల కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సత్య తెలిపినట్లు అన్నారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టి ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణం, వ్యవసాయ సంబంధిత రోడ్లు త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామస్తులు దామచర్ల సత్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# కెనరా బ్యాంక్ పథకాల గురించి ఇంటింటి ప్రచారం

## పాల్గొన్న రీజినల్ మేనేజర్ బరూరి నారసింహ మారుతి శశి ధర రావు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**
కెనరా బ్యాంక్ పథకాలు, ఖాతాదారులకు అందించే బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకుంటూ కెనరా బ్యాంక్ లో డిపాజిట్లు చెయ్యాలని ఖాతాదారులు, ప్రజలకు కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ బరూరి నారసింహ మారుతి శశి ధర రావు పిలుపు ఇచ్చారు. కెనరా బ్యాంక్ రీజినల్ స్థాయిలో చేపట్టిన బ్యాంకు పథకాల ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని శనివారం సింగరాయకొండ బ్రాంచ్ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ పథకాల ప్రచార కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బ్యాంకు చేపడుతున్న కస్టమర్ సేవలు, కొత్త కొత్త పథకాలు గురించి వివరిస్తూ ఖాతాదారులు డిపాజిటర్లు, ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఇంటింటి ప్రచారం చేపట్టామన్నారు. విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, విద్యార్థులకు జీరో అకౌంట్ తో సేవలు అందించేందుకు కెనరా బ్యాంక్ సిద్ధంగా ఉందన్నారు. ఖాతాదారులు కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శశిధర్ కోరారు.ఈ సందర్భంగా సింగరాయకొండ బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ గ్రామీణ, తీర ప్రాంతంలో కెనరా బ్యాంకు సేవలను ఖాతాదారులకు ప్రజలకు అందుబాటు లోకి తెచ్చిందని బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కోరారు. బ్యాంకు పథకాలు, సేవల గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తూ కెనరా బ్యాంక్ సిబ్బంది పాకల రోడ్డు లోని కెనరా బ్యాంక్ బ్రాంచ్ నుండి ట్రంక్ రోడ్డు లో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు పథకాల గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాల తో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తో పాటు బ్యాంకు ఖాతా దారులు, రీజినల్ ఆఫీస్ వివిధ విభాగాల డిఎం లు శ్రీనివాస రావు,రాఘవేంద్ర రావు,రమేష్, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర మహోన్నత కార్యక్రమం

## - రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర మహోన్నత కార్యక్రమమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం కొండపి మండలంలోని జార్లపాలెం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానికులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు. అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రజలందరూ ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజల్లో అవగాహన పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇంకుడుగుంతల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో వివిధ అవసరాలకు వినియోగించిన నీటిని డ్రైనేజీలలోకి, రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతలు తవ్వుకొని వాటిలోకి మళ్ళిస్తే భూగర్భ నీటిమట్టం పెరుగుతుందని మంత్రి చెప్పారు. తద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు రోగాలను నివారించవచ్చని అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఇంకుడు గుంతలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ క్రమంలో మన జిల్లాలో కూడా సుమారు15 వేల ఇంకుడు గుంతలను నిర్మించాలని లక్ష్యంగా తెలిపారు. జార్లపాలెం గ్రామంలో 150 ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం స్వచ్ఛంగా ఉండటం ద్వారా మొత్తం ప్రకాశం జిల్లా కూడా స్వచ్ఛంగా ఉంటుందన్నారు. ఈ దిశగా ప్రజలందరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమలో భాగంగా రాష్ట్ర





ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీనెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలో ఇంకుడు గుంటలు త్రవ్వే కార్యక్రామాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అలాగే అర్బన్ ప్రాంతాలలో కూడా చెత్తను సేకరించి చెత్తనుండి సంపద సృష్టించడం, చెత్త నుంచి విద్యుత్ తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు;చెప్పారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంకుడుగుంతల ఆవశ్యకతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. వీటి నిర్మాణం ద్వారా జార్లపాలెం గ్రామం జిల్లాకే స్ఫూర్తిగా నిలవాలని ఆమె అభిలాషించారు. తడి చెత్తను, పొడి చెత్తను ఇంటి వద్ద ప్రజలు వేరు చేసేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యకర సమాజము ఆవిష్కృతమవుతుందన్నారు. పిల్లలు ఆరోగ్యముగా ఎదిగే అవకాశం కల్పించాలని, వారికి బాల్యవివాహాలు చేయకుండా కనీసం ప్రతి ఆడబిడ్డ డిగ్రీ చదివేలా చూడాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత పనుల్లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి, కలెక్టర్ స్వయంగా పాల్గొని స్థానికుల్లో స్ఫూర్తిని నింపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి వనరులను





పొదుపుగా వాడుకోవటం, భూగర్భ నీటిమట్టం పెరిగేందుకు తీసుకోవలసిన చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణ ఆవశ్యకతను తెలియజేసేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన నాటక ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని స్థానికులతో ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. రెండు డ్వాక్రా సంఘాలకు మూడు లక్షల రూపాయల చొప్పున మంజూరైన రుణాలను ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి , కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.లక్ష్మీ ప్రసన్న, డి.పి.ఓ. జి.వెంకట నాయుడు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, జడ్పీ సి.ఈ.ఓ. బి.చిరంజీవి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. బాల శంకర్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ, స్థానిక మండల అభివృద్ధి అధికారి రామాంజనేయులు, తహసిల్దార్ మురళి, ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో ఇంకుడు గుంటలు ఉండాలి

**పొన్నలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15.**

మండలంలోని పెదవెంకన్నపాలెం గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన స్వచ్చా ఆంధ్ర స్వర్ణద్రా భాగముగా ఎంపీడీఓ సుజాత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్బంగా ఎంపీడీఓ సుజాత మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంటలు ఉండాలని అన్నారు.ప్రతి కాలనీలో కూడా పచ్చదనం పరిశుభ్రత లో భాగముగా పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.ఆగ్రామంలోని అందరితో ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయితీ సెక్రటరీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయం

**- ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపం ట్రస్ట్**

**- ట్రస్టు ద్వారా లక్షల మందికి ప్రాణదానం విద్యాదానం**

**-ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

సమాజసేవ, శ్రేయస్సు కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బందికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపం ట్రస్ట్ అని కొనియాడారు.ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వుని, ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ట్రస్ట్ అన్నారు. 1997లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమై, 28 ఏళ్ల ప్రస్థానంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు నిరంతరం అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చేందుకు ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి, యువనేత లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, బసవతారకం హాస్పిటల్ చైర్మన్ , ఎమ్మెల్యే బాలకృష్ణ అనునిత్యం ప్రజాసేవలో కొనసాగుతున్నారన్నారు. ఆపన్నులకు చేయూతనిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ఆ నిర్వచనీయమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగు ప్రజలకు విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత త్రాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సులను ఎన్టీఆర్ ట్రస్ట్ గెలుచుకుందన్నారు.అనేకమందికి ప్రాణదానం విద్యాదానం చేసిన ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ దేనన్నారు.ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందుగా భరోసా ఇచ్చేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్ అని గుర్తు చేశారు. స్త్రీ శక్తితో మహిళలు సొంత కాళ్లపై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులో నింపాయన్నారు.

# రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా











**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఒంగోలులోని రవాణాశాఖ జిల్లా కార్యాలయంలో ఉప రవాణ కమిషనర్ ఆర్. సుశీల అధ్యక్షతన జరిగిన "జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల" ముగింపు సభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఎక్కువ మంది నిర్లక్ష్యం, ఓవర్ కాన్ఫిడెన్స్ కారణంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం జరుగుతుందని, ఇందులో చర్చించిన అంశాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో ఎక్కడా రోడ్డు ప్రమాదాలు జరగకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ప్రజల్లో మార్పు రావాలన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనదని, ఆ ప్రాణం కూడా మన చేతుల్లోనే ఉందన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. త్వరగా వెళ్ళాలనే ఆలోచనలో ప్రయాణికులు, ఆదాయం చూసుకునే ఆటో డ్రైవర్లు ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణ కమిషనర్ సుశీల, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే శాఖల అధికారులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా కలెక్టర్, మేయర్ బహుమతులు అందజేశారు.

## ప్రాంగణ ఎంపికలలో 21 మంది శ్రీహర్షిణి విద్యార్థుల ఎంపిక



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో శనివారం నాడు హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వారు అసిస్టెంట్ మేనేజర్ (ఆపరేషన్) ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలలో శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు 21 మంది ఎంపిక అయ్యారు. ఎంపికైన వారి సంవత్సర వేతనం మొదటి సంవత్సరం 4.42 లక్షలు గా ఉంటుంది. రెండవ సంవత్సరం 5.10 లక్షలు, మూడవ సంవత్సరం 6.10 లక్షలు, నాలుగవ సంవత్సరం నుండి బ్యాంకు మేనేజర్ గా ప్రమోషన్ ఇవ్వబడుతుందని హెచ్ ఆర్ అంజన కుమార్, నాగార్జున తెలియజేశారు. ఈ ఉద్యోగం పూర్తిగా బ్యాంకులో ఉండి చేసేటువంటి ఉద్యోగం అని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కాలేజీ స్థాపించిన నాటి నుండి డిగ్రీ విద్యార్థులకు ఇంజనీరింగ్ తో పోటీగా ప్రాంగణ ఎంపికలను నిర్వహిస్తూ వాటికి కావలసిన కోచింగ్ కూడా డిగ్రీ మొదటి సంవత్సరం నుండే ఉచితంగా ఇస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీహర్షిణి అని తెలియజేశారు. ప్రతి సంవత్సరం శ్రీ హర్షిణి విద్యాసంస్థలలో డిగ్రీ పూర్తయిన విద్యార్థులు డిగ్రీతో పాటు ప్రాంగణ ఎంపికలలో నియామక పత్రాలను కూడా తీసుకొని వెళ్లడం సంతోషకర పరిణామం అని తెలియజేశారు. అదేవిధంగా త్వరలో ప్రముఖ మల్టీ నేషనల్ సాఫ్ట్వేర్ కంపెనీలైన హెచ్ సి ఎల్, సిఎపి జెమిని కంపెనీలచే కూడా ప్రాంగణ ఎంపికలను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి , ఏఓ ర్యాంకర్ శ్రీనివాసరావు, గిరీష్, ప్రతాప్, శంకర్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# పదవికి వన్నె తెస్తా..

**- ఏపి వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం నూతన సహాధ్యక్షుడు తోటపల్లి శ్రీనివాసరావు**

**- అభివందన సభలో తోటపల్లికి ఉద్యోగులు, నేతలు ఘన సన్మానం**




**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 15**

నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం సమస్యలపై పొరాడుతూ నాకు ఇచ్చిన పదవికి వన్నె తెస్తానని నూతనంగా ఏపి వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం సహాధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన తోటపల్లి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం కార్యాలయంలో అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విస్తరణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రమణయ్య, శివ గంగ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధులుగా వ్యవసాయశాఖ ఉన్నత అధికారులు, వ్యవసాయశాఖ సంబంధిత ఉద్యోగుల సంఘ నాయకులు హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావుతో పాటు ఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శరత్, కార్యదర్శి కృష్ణారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కార్యదర్శి వెంకటేష్ తో పాటు ముఖ్య సంఘాల నేతలు పాల్గొని తోటపల్లి శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ తోటపల్లి శ్రీనివాసరావు వ్యవసాయ విస్తరణ అధికారులు రాష్ట్ర సంఘం అసోసియేట్ స్టేట్ ప్రెసిడెంట్ గా ఎన్నిక అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయశాఖలో వ్యవసాయ విస్తరణ అధికారులకు ఎలాంటి సమస్యలు వచ్చినా, ఎదురైన సమస్యలను పరిష్కారం చేయడంలో నా వంతు కృషి చేస్తాన తెలియజేశారు. ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజులలో రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా నాయకత్వం చేపట్టాలని ఆశాభావాన్ని హర్యాన్ని వ్యక్తం చేశారు. తోటపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులకున్న సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా ఇచ్చిన బాధ్యతకు వన్నె తెస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు, ఉద్యోగులు, వ్యవసాయ శాఖ సిబ్బంది హాజరైయ్యారు.

# మాలకొండ ఆదాయం రూ 8,26,776

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 15**

మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 8,26,776 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. 2,133 మంది భక్తులు స్వామివారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు. లడ్డూ ప్రసాదం ద్వారా 1,92,490 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రకాశం విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి చంద్రబాబు



**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15**

శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు కందుకూరు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తమ పార్టీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ యొక్క ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ సమీపానికి రాగానే, అక్కడి విద్యార్థులు సీఎం గారిని చూసి ఉత్సాహంతో "జై జై బాబు" అంటూ నినాదాలు చేశారు. విద్యార్థుల ఆనందాన్ని గమనించిన చంద్రబాబు నాయుడు తన వాహనాన్ని మెల్లిగా పోనిస్తూ, వారిని చూసి అభివాదం చేస్తూ సంతోషంగా చేతులు ఊపారు. ముఖ్యమంత్రి స్పందనను చూసిన విద్యార్థులు మరింత ఉత్సాహంతో ఆయనకు స్వాగతం పలికారు. ఈ క్షణాలు విద్యార్థులలో ఆనందాన్ని రేకెత్తించాయి. అలాగే, విద్యార్థులు ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన ట్యూషన్ ఫీజు మంజూరు పట్ల సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం ఫీజు రీయింబర్స్‌మెంట్ మరింత సమర్థవంతంగా అమలు అవుతుందని, సీఎం విజన్ నాయకత్వం విద్యార్థుల భవిష్యత్తుకు మరింత మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చంద్రబాబుకు స్వాగతం పలికిన ఇంటూరి రాజేష్





**కందుకూరు పెన్ పవర్, ఫిబ్రవరి 15:** స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ స్వాగతం పలికారు.

# కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు :ముఖ్యమంత్రి కి నియోజకవర్గ సమస్యల వినిపించిన ఎమ్మెల్యే

### కందుకూరు పై ముఖ్యమంత్రి వరాల జల్లు -మునిసిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు

### కందుకూరు నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన









**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15:**

కందుకూరు నియోజకవర్గం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. స్వర్ణ ఆంధ్ర, స్వర్ణ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే పలు సమస్యలను ప్రస్తావించారు. కందుకూరులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, రోడ్ల విస్తరణ చేపడితే వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ప్రత్యామ్నాయంగా కందుకూరు పట్టణానికి ఉత్తరం వైపు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విన్నవించారు. కందుకూరు మున్సిపాలిటీకి 2007 తర్వాత ఎన్నికలు జరగకపోవడం వల్ల నిధులు పెద్దగా రావడం లేదని సీఎం దృష్టికి తెచ్చారు. కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

కందుకూరు చుట్టుపక్కల నాలుగు గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యను ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. రైతులకు చెందిన సుమారు 18 వందల ఎకరాలు, గర్భ కంద్రికగా రికార్డుల్లో ఉన్నాయని, దానివల్ల భూముల అమ్మకాలు కొనుగోలు జరగడం లేదన్నారు. క్రయవిక్రయాలు లేక రైతులు నష్టపోతున్నారని, కనీసం ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వెంటనే ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

రాళ్లపాడు ప్రాజెక్టుకు సంబంధించి సోమశిల నుంచి నీరు వచ్చే గొట్టిపాటి కొండపనాయుడు కెనాల్ ను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ పరిధిలో ప్రవహిస్తున్న ఉప్పుటేరు, మన్నేరు, పాలేరు నదులపై చచెక్ డ్యామ్ లు నిర్మించడం ద్వారా నీటిని పొలాలకు మళ్లించవచ్చని, ఆ దిశగా నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లా నుంచి విడదీసి నెల్లూరు జిల్లాలో కలపడాన్ని ఎమ్మెల్యే గుర్తుచేస్తూ%లల%. గతంలో ఇచ్చిన హామీ మేరకు కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలోని ఉంచాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చంద్రబాబు నాయుడును కోరారు.

అలాగే కందుకూరు రూరల్ మండల పరిధిలోని గ్రామాలకు రామతీర్థం నీటిని సరఫరా చేసేలా కొత్త పథకం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇంకా పాలు సమస్యలపై ఎంఎల్ఏ విన్నవించారు. కందుకూరు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరాల జల్లు కురిపించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రస్తావించిన అంశాలలో . భూ సమస్య. కందుకూరు చుట్టుపక్కల వెంకటాద్రిపాలెం, దూబగుంట, ఎర్రగుంటపాలెం, మహదేవపురం, గ్రామాల్లోని 1800 ఎకరాల భూమి, చాలా సంవత్సరాలుగా గర్భకంద్రిక భూములుగా రికార్డులలో నమోదయింది. దానివల్ల భూముల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. ఆర్థిక ఇబ్బందులతో భూమి అమ్ముకోవాలనుకున్నా కుదరక రైతులు అగచాట్లు పడుతున్నారు. భూ సమస్యను పరిష్కరించాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సదరు భూములను ఆన్ లైన్ లో గర్భ కంద్రిక భూముల నుంచి తొలగిస్తూ జీవో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరా, రోడ్లు, సైడ్ కాలవల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కోసం కోసం 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా కందుకూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు కూడా సీఎం ప్రకటించారు. కందుకూరు నియోజకవర్గంను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే విషయంలో ముఖ్యమంత్రి పునర్విభజన అంశంపై కొన్ని సమస్యలు ఉన్నాయని చెబుతూ, వీలైనంత త్వరగా ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలియజేశారు.

అలాగే రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్ రిఫైనరీ కి సంబంధించి భూ సేకరణ విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రైతులు మంచి మనసుతో ముందుకు వచ్చి పరిశ్రమల కోసం భూములు ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. చివరగా ఎంఎల్ ఏ మాట్లాడుతూ రైతుల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపిన ముఖ్యమంత్రికి 4 గ్రామాల రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ పాల్గొన్నారు.

## దొనకొండ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన టి త్యాగరాజు





**దొనకొండ ఫిబ్రవరి 15 పెన్ పవర్**

మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన టీ త్యాగరాజు. గతంలో ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఎస్పీ ఆదేశాల మేరకు దొనకొండ పోలీస్ స్టేషన్లో చార్జి తీసుకోవడం జరిగింది అన్నారు ప్రస్తుతం దొనకొండ లో ఇటీవల విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ ఎస్సై పలు కారణాలవల్ల వి ఆర్ కు వెళ్లడంతో ఎస్పీ డి దామోదర్ ఆదేశాల మేరకు దొనకొండ నూతన ఎస్సైగా సోమవారం టీ త్యాగరాజు బాధ్యతలు చేపట్టారు ఆయన మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా సంప్రదించవలసిందిగా, అంతేకాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ హెవీ స్పీడ్ త్రిబుల్ డ్రైవింగ్ లాంటివి పబ్లిక్ ప్లేస్ లో చట్ట విరుద్ధంగా ఏమైనా ఆటంకాలు కల్పించడం లాంటివి జరిగితే కఠిన చెయ్యాలు తిడుకోవటం జరుగుతుంది అన్ని ఆయన తెలిపారు అలాగే నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ యాక్సిడెంట్లు కొని తెచ్చుకోవద్దని క్షేమంగా గృహాలకు వెళ్లాలంటూ తెలియ చేసారు. . ప్రభు చారిటబుల్ ట్రస్ట్. ఆదిమూలపు ప్రభుదాస్ ఇజక్ దయాన మరియు ఎండ్లూరి ప్రసాద్ కలవడం జరిగింది.

# రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం

### పరిసరాల పరిశుభ్రత కోసం నెలలో ఒకరోజు కేటాయించాలని ప్రజలకు సీఎం పిలుపు

### ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు - అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్తంతా క్లియర్

### కందుకూరులో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు







**కందుకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 15:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కందుకూరులో చంద్రబాబు శనివారం పర్యటించారు. కందుకూరు మున్సిపాలిటీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దూబగుంట వద్ద మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, గ్రామస్థులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రస్తుతం క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తింటూ రోగాల బారిన పడుతున్నారని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు జనెలలో ఒక్కరోజు కేటాయించండి. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ చంద్రబాబు అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని స్పష్టం చేశారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హెచ్చరించారు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు. ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని చంద్రబాబు మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులకు రూ.1600 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్నమైన ఆలోచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. ముందుగా కందుకూరు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మంత్రులు పొంగురూ నారాయణ, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యులు దగుమాటి కృష్ణారెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు దివి శివరాం, నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, సోమినేని రవీంద్ర, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటి వారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, చల్లా శ్రీనివాస రావు, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను తలతోటి మస్తాన్, పొడపాటి మహేష్, చిలకపాటి మధుబాబు, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, ఘట్టమనేని హరిబాబు, ముచ్చు వేణు, ముప్పవరపు వేణు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## అంగన్వాడీ కార్యకర్తలకు “పోషణ భీ, పడాయి భీ” మీద మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 15**

పేరలి జడ్పి హైస్కూల్ లో పోషణ భీ-పడాయి భీ మీద మూడు రోజులు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిడం జరిగింది. దానిలో భాగంగా నవచేతన - 0-3 సంవత్సరాల పిల్లలకు, ఆధర్యల 3-6 సంవత్సరాల పిల్లలకు మెరుగైన విద్యను అందించడం,మెరుగైన పౌష్టికాహారంపై ధృష్టి సారించడం లాంటివి పిల్లలు



ఎదుగుదల కుంటు పడరాదని వారు వయస్సుకి తగ్గ ఎత్తు బరువు ఉండాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గురించి వారికి న్యూట్రేషన్ వాల్యూస్ గల ఫుడ్ ఇవ్వాలని % కర్లపాలెం డాక్టర్ గోపీనాథ్ తెలియజేసారు .ఈ కార్యక్రమంలో సూపరవైజర్ ఎం.నాగమల్లేశ్వరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## ఇంటి పునాదుల్లో బయటపడ్డ పురాతన పోతురాజు విగ్రహం

*- పూజలు చేసి శివాలయానికి చేర్చిన స్థానికులు*



**పెన్ పవర్ , ఫిబ్రవరి 15, అద్దంకి**

నూతనంగా గృహము నిర్మించుకునేందుకు పునాదులు తీస్తుండగా పురాతన పోతురాజు విగ్రహం బయల్పడ్డ సంఘటన నియోజకవర్గం లోని మండల కేంద్రమైన సంతమాగులూరు లో శనివారం జరిగింది. ఇంటి పునాదులు తీస్తుండగా పోతురాజు విగ్రహం బయటపడింది. భయంతో గురైన కుటుంబీకులు పరిసర నివాసాల ప్రజలు ఆ విగ్రహాన్ని కడిగి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల సూచన మేరకు శివాలయానికి చేర్చారు. సంతమాగులూరు గ్రామ మాజీ సర్పంచ్ జమ్ముల నాగరాజు కుటుంబీకులు నూతనంగా గృహము నిర్మించుకునేందుకు ఇంటికి పునాదులు తీస్తుండగా ఒక బండరాయి తగిలినట్లు శబ్దం వచ్చింది. ఆ శబ్దాన్ని గమనించిన పునాదులు తీసే కూలీలు పొడవైన రాతిని వెలికి తీసి పరిశీలించగా పురాతన పోతురాజు స్వామి విగ్రహంగా గుర్తించారు. తమ ఇంటి పునాదుల్లో పోతురాజు విగ్రహం బయల్పడడాన్ని గమనించిన జమ్ముల కుటుంబీకులు పరిసర నివాసాల వారు ఆ విగ్రహాన్ని కడిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ విగ్రహం వేదంపండితుల సలహా మేరకు స్థానిక శివాలయం కు చేర్చి భద్రత ఏర్పాటు చేశారు.

## విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా వివక్ష



**వేటపాలెం,పెన్ పవర్,ఫిబ్రవరి 15**

వేటపాలెం మండలం కొత్తపేట గ్రామం అక్కయ్యపాలెం పంచాయతీ లోని సర్వే నెంబరు 43-7 గల ఒక ప్రముఖ దళిత వైద్యునికి చెందిన వ్యవసాయ భూమికి విద్యుత్ కనెక్షన్ నిమిత్తం దరఖాస్తు చేసుకొనుటకు వివరాలు సరిగా చెప్పకపోగా, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోగా దబాయించి మాట్లాడుతూ నా పని నేను ఎప్పుడు చేయాలో నాకు తెలుసు మీరు అడిగినప్పుడు నేను చెయ్యను ఎవరి పని ఎప్పుడు ఎలా చేయాలో నాకు తెలుసు మీ పని త్వరగా చేయాల్సిన అవసరం నాకు లేదు అంటూ వివక్ష చూపుతూ అహంకారంతో వ్యవహరించిన వేటపాలెం ఎలక్ట్రికల్ ఏఈ భాస్కర్ చర్యని ఖండిస్తూ తక్షణమే ఆ వ్యవసాయ భూమికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని లేనిచో దళితుల పట్ల వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యుత్ కనెక్షన్ ఇవ్వనందున ఏఈ భాస్కర్ పై అట్రాసిటీ కేసు పెట్టవలసి వస్తుందని ఈ విషయం పై అధికారులకు కూడాఫిర్యాదు చేస్తామని, అంతమాత్రమే కాకుండా చట్టపరంగా ముందుకువెళతామని దళిత ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బలహీనవర్గాల సమాఖ్య బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి శవనం శామ్యూల్, వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు నల్లబోతుల రాజ్ కుమార్, గోశాల అశోక్, మంచిగిల్ల పార్టీ ఆశీర్వాదం, దొడ్డ బ్రహ్మానందం, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు..

# చల్లారెడ్డి పాలెంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ కార్యక్రమం

**వేటపాలెం, పెన్ పవర్ ,ఫిబ్రవరి 15**

మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై రాజేష్ బాబు తెలిపారు. ప్రతినెల 3వ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమం చెల్లారెడ్డిపాలెం పంచాయతీ లో పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో పలుచోట్ల చెత్తను తొలగించి క్లోరినేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే కుందేరు ప్రాంతంలో ఉన్న చెత్త సంపద కేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారు చేయుటకు చర్యలు ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం వేటపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ కె రాజ డెబోరా మాట్లాడుతూ గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే ఆంధ్ర రాష్ట్రం స్వచ్ఛందంగా మారుతుందని తెలిపారు. అలాగే స్వచ్ఛ దివస్ లో భాగంగా గ్రామంలోని సెయింట్ ఆన్స్ విద్యార్థులచే మానవహారం గా ఏర్పడి పల్లెలను పరిశుభ్రతకు నెలవుగా మారుస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి అన్నం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రాజమోహన్రావు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









## ఆలపాటి రాజకీయ అనుభవం ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తుంది : మాజీమంత్రి ప్రత్తిపాటి

**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 15:**

చిలకలూరిపేట:పట్టభద్రులు తమ ఓటుద్వారా రాష్ట్రరూపురేఖలు మార్చబోతున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు భారీ మెజారిటీ అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు. శనివారం చిలకలూరిపేట పట్టణంలో పలువార్డుల్లో ఆలపాటి తరపున మాజీమంత్రి ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 8, 9 వార్డుల్లో సచివాలయాలు, శారద జిల్లా పరిషత్ హైస్కూల్, కావూరు ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రాముఖ్యత తెలియచేస్తూ, బ్యాలెట్ నమూనాతో ఓటు వేసేవిధానాన్ని ప్రత్తిపాటి వివరించారు. చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఆలపాటికి భారీ మెజారిటీ రావాలని, అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు బాధ్యతతో తన ఓటును వినియోగించుకోవాలని పుల్లారావు సూచించారు. ఆలపాటి రాజకీయాలకు అతీతంగా ప్రజల్లో ఒకడిగా మెలిగే వ్యక్తని, కూటమిప్రభుత్వం అన్నీ ఆలోచించాకే ఆయన్ని ఉమ్మడి కృష్ణా-గుంటూరు అభ్యర్థిగా ప్రకటించిందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న ఆలపాటి మండలిలో కాలుమోపాక, ప్రజలకోసం నిత్యం పనిచేస్తాడన్నారు. విద్యార్థి దశ నుంచే ఆలపాటి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాడని, ఆ అనుభవం ప్రజాసంక్షేమానికి అన్నివిధాల ఉపకరిస్తుందనే నమ్మకం తనకు ఉందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, జనసేనా నాయకులు తోట రాజా రమేష్, జయరామి రెడ్డి, షేక్ టీడీపీ కరిముల్లా నెల్లూరి సదా శివరావు, పఠాన్ సమద్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయి బాబు, మద్దుమాల రవి, తదితరులు పాల్గొన్నారు.



## అలపాటి రాజేంద్రప్రసాద్ ని అఖండ మెజార్టీతో గెలిపించండి

*టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతిరావు*





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 15**

కర్లపాలెం లో కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అఖండ మెజార్టీతో గెలిపించాలని కూటమి నాయకులు ప్రచారం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేపూరి భూపతి రావు, కర్లపాలెం జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, కర్లపాలెం ఉపసర్పంచ్ పఠాన్ మాజీ ఎంపీటీసీ సూజాత, టిడిపి నాయకులు మద్దిబోయిన బుల్లియ్య, అంగలకుదురు ప్రకాష్ రావు, బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి, కర్లపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట దాసు, చిలకల సూరేంద్ర,అంకగిరేకుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లి లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం









**వేటపాలెం,పెన్ పవర్,ఫిబ్రవరి 15**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగముగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సూచనల మేరకు శనివారం పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా %ఐఇఱ్పా% షెడ్ ప్రారంభం చేసేముందు పరిశుభ్రత మీద ఒక ప్రత్యేక ర్యాలీని చేయడం జరిగినది. ర్యాలీలో భాగంగా గ్రామస్తులకు పరిశుభ్రత మీద అవగాహన కల్పిస్తూ అలానే రాబోయే రోజుల్లో పరిసరాలని మరింత పరిశుభ్రంగా ఉంచుకోవడానికి పాటించవలసిన సూచనలను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోకి ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి పందిళ్ళపల్లి గ్రామ అధ్యక్షులు పేరిశెట్ల బాలచంద్ర, జనసేన నాయకులు ఆర్ కే నాయుడు, పసుపులేటి సాయి, దోగుపర్తి లలిత్ కుమార్, చెరుకూరి లోకేష్ మరియు టిడిపి నాయకులు గుత్తి లింగమూర్తి, బాలసుబ్రమణ్యం మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

# ఆ గంట చాలా విలువైనది....

## డి సి హెచ్ ఎస్డాక్టర్ శేషు కుమార్...



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 15:**

బాపట్ల పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు జరిగిన ఓ ప్రత్యేకమైన కార్యక్రమంలో బాపట్ల జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ శేషు కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వారికి ఆ గంట చాలా విలువైనదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు 40కె ఇంజక్షన్ అందుబాటులో ఉంచారని ఒక్కో ఇంజక్షన్ ఖరీదు సుమారు రూ.45 వేల రూపాయలని మాట్లాడారు. ఎడమ దవడ వైపు నొప్పి, ఎడమ చేయి జాలుగా, ఛాతిలో నొప్పిగా ఉండడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు గ్యాస్ ప్రాబ్లం అని నిర్లక్ష్యం చేయకుండా ఏరియా హాస్పిటల్ నందు ఈసీజీ తదితర పరీక్షలు చేయించుకుని గుండెను భద్రంగా కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించి రోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ్, డాక్టర్ బాలసుధ, డాక్టర్ రత్నాంజలి, నర్సింగ్ సూపరిండెంట్ వరలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**వేటపాలెం,పెన్ పవర్,ఫిబ్రవరి 15**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం వేటపాలెం బైపాస్ రోడ్డులో ఎస్సై వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. డ్రైవర్ల వద్ద ఇసుక తరలింపునకు సంబంధించి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక లోడుతో సహా ట్రాక్టర్లను వేటపాలెం పోలీస్ స్టేషన్ కి తరలించారు. ముద్దాయిలను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో జర్నలిస్టుకు అవమానం పై అధికారులకు వినతి పత్రం





**చీరాల,పెన్ పవర్,ఫిబ్రవరి 15**

చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక జర్నలిస్ట్‌ను ఎమర్జెన్సీ వార్డులో ప్రవేశించకుండా అవమానపరిచిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై శనివారం జాయింట్ కలెక్టర్ ప్రఖార్ జైన్ మరియు వైద్య విధాన్ పరిషత్ డి.సి. శేషు కుమార్‌కు చీరాల జర్నలిస్టులు మిత్రులు కలిశారు కలిసి వినతి పత్రం అందజేశారు. అధికారులిద్దరూ ఈ విషయాన్ని జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు తదుపరి జర్నలిస్టులందరూ కలిసికట్టుగా ఉండి ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఎంతైనా మంచిదని సూచించారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 15**

స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం మరియు అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు తో పాటుగా కార్యాలయ సిబ్బంది పాల్గొని జిల్లా విద్యాశాఖ కార్యాలయం పరిసర ప్రాంతం మరియు కార్యాలయంలోని అన్ని విభాగాలకు సంబంధించిన గదులన్నీ మరియు పరిసరాలను శుభ్రపరచడం జరిగింది విద్యాశాఖధికారి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరు మన పరిసరాలను శుభ్రపరచుకోవడం వలన వల్ల వచ్చే రోగాలు తగ్గుతాయని తెలిపారు.

# వాహనాలు తనిఖీ నిర్వహించిన రూరల్ ఎస్ఐ సుభాని





**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 15:**

చిలకలూరిపేట రూరల్ మండలం లింగంగుంట్ల జంక్షన్ వద్ద శనివారం రూరల్ ఎస్ఐ సుభాని తన సిబ్బందితో శనివారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుభానిమాట్లాడుతూ వాహనాలకి పేపర్స్ లేని డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రోడ్లపై జాగ్రత్తగా వెళ్లాలని, యాక్సిడెంట్లకు గురి కాకూడదని ఆటో డ్రైవర్లకు తెలిపారు. విరుద్ధంగా ఎవరైనా వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# మృత్యుంజయులు కండి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 15:**

అవయవ దానం ద్వారా మృత్యువును జయించవచ్చు. ప్రకృతి సూత్రాన్ని అంది పుచ్చుకొని, మానవులు అవయవ దానం చేసి మరణించిన తర్వాత కూడా జీవించాలని అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి పిలుపునిచ్చారు. శనివారం పోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆయన డాక్టర్ వైఎస్ కృష్ణమూర్తి స్మా రక ఉపన్యాసం చేశారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేహదానం వైద్యరంగంలోపరిశోధనలకు ఊతమిస్తుంది, నూతన ఆవిష్కరణలకు దారితీస్తుందని అన్నారు. ఎందరో అభాగ్యులు అవయవదానం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. కనుక అవయవదానం మన సామాజిక బాధ్యత అని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్లు జి కె మూర్తి మాట్లాడుతూ డాక్టర్ కృష్ణమూర్తి విద్య, వైద్య రంగాల్లో బాపట్లకు విశేషమైన సేవలందించారన్నారు. బాపట్ల ను విద్యా కేంద్రంగా తీర్చిదించడానికి పటిష్టమైన పునాదులు వేశారని చెప్పారు. కార్యక్రమంలో ఇంకా బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టరు కె సిద్ధార్థ, గుంటూరు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ తాతా సేవా కుమార్, పి ఎస్ కే విద్యాసంస్థల చైర్మన్ పెరలి సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు. సభకు ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఇంకా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. శ్రీహరిరావు, విశ్రాంత అధ్యాపకులు గోరంట్ల శాంతరామ్, జి.వి సుబ్రహ్మణ్యం, గురజాల శ్రీనివాసరావు, చిత్రకారుడు జీవి, ప్రసన్నాంజనేయలు, వాసుదేవరావు, ఇక్కుర్తి శ్రీనివాస్, కరణం రవీంద్ర, పువ్వాడ బసంత్ కుమార్, తులసి చంద్రశేఖర్, సత్యనారాయణ, చినభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ దినోత్సవంగా కార్యక్రమం



**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 15:**

యడ్లపాడు:ప్రతి నెల 3వ శనివారము స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. యడ్లపాడు మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయములను శుభ్రపరచడమైనది. మరియు గ్రామస్తులకు తడి చెత్త - పొడి చెత్త గురించి అవగాహన కల్పించడం జరిగింది. సాధ్యమైనంత వరకు ఇంటివద్దనే తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందచేయవలసినదిగా తెలియపరచడమైనది. పారిశుధ్య కార్మికులు ఆ తడి చెత్త - పొడి చెత్త ను షెడ్డు వరకు చేర్చి తడిచేత్త మరియు వానపాముల ద్వారా వర్మి కంపోస్టు తయారి విధానము అన్ని గ్రామ పంచాయతీలలో షెడ్డుల వద్ద జరుగు విధంగా చూడవలెనని ప్రజలందరి ని భాగాస్వాములుగా చేయవలెనని సూచించడమైనది. వంకాయలపాడు గ్రామ పంచాయితీలో జరిగిన ఈ కార్యక్రమములో ఎంపీడీవో వి.హేమలతా దేవి, ఇపీ ఆర్డీవో జాకీర్ హుస్సేన్, పంచాయతి కార్యదర్శి బాపిరాజు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పేట టీటోక్కో గృహాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**పెన్ పవర్ చిలకలూరిపేట ఫిబ్రవరి 15:**

చిలకలూరిపేట: ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిలో భాగంగా ఈ శనివారం టీటోక్కో గృహాలలో టీటోక్కో డి ఈ సేతు బాబు, మున్సిపల్ ఏఈచల్లా శ్రీనివాసరావు, సిబ్బందితో కలిసి పరిసరాలు శుభ్రపరిచారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలంతా శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని వీలైతే ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మొక్కలు పెంచే విధంగా చూసుకోవాలని తెలిపారు.

